తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08 | సోమవారం
16 డిసెంబర్ 2024

ఆయనకు సమాజమే

'సేవా'లయం!

పిఎంఆర్ స్వచ్ఛంద సంస్థ

ద్వారా చేయూత

నిరంతరం పది మంది

కోసం..

కుంభకోణం ఆలయంలో

ప్రత్యేక పూజలు

"మనిషిగా పుట్టినందుకు తోటి మనుషులకు ఏదైనా చేయాలి. సమాజంలో చిన్నచూపు చూసే వారికి స్వాంతన చేకూర్చాలి. వారికి నూతన జీవితం ఇవ్వాలి. ఇలాంటి ఆలోచన ఆయన మదిలో మెదిలింది. అంతే.. మహోన్నత ఆశయానికి శ్రీకారం చుట్టారు. ఎందరినో అదుకున్నారు. అందరినీ తనవాళ్లుగా భావించి.. వారికి ఇంటి బంధువయ్యారు. ఆయనే పీఎంఆర్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, సదాశివపేట మున్సిపల్ కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి రాజు..."

సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 15( జనంసాక్షి)



# సేవే పరమావధి..!



పులిమామిడి రాజు జన్మదిన సందర్బంగా తమిళనాడులోని కుంభకోణం ఆలయం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలలో సతీమణి పులిమామిడి మమత, కుమార్తె మాధవి, కుమారుడు మనోజ్ లతో కలిసి కుటుంబ సమేతంగా ప్రతేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా ప్రజలందరూ ఎల్లవేళలా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్ధించినట్లు తెలిపారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంది సంగారెడ్డి జిల్లా ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. అయిన వెంట బట్టాచార్య సుందరయ్య పంతులు, పట్లోళ్ల వీరా రెడ్డి, గురు ప్రసాద్, సోమ శంకర్, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు ఉన్నారు.



**సమాజమే 'సేవా'లయం**

సేవా దృక్పథంతో పులిమామిడి రాజు పిఎంఆర్ స్వచ్ఛంద సంస్థను ప్రారంభించారు. దీని ద్వారా ఎంతోమంది బడుగు బలహీనవర్గాల కుటుంబాలకు,



వృద్ధులకు, విద్యార్ధులకు, ఆలయాల నిర్మాణానికి, దేవత మూర్ధుల విగ్రహాల ప్రతిష్టాపనకు, చివరి మజిలీకి వైకుంఠ రథం , బస్టాండ్ లో ప్రయాణికుల కోసం కుర్చీలు లాంటివి స్వచ్ఛంద సంస్థ ద్వారా రాజకీయాలకు అతీతంగా విస్తృతంగా సేవలు అందిస్తున్నారు. ముదిరాజ్ మహాసభ ద్వారా ఇప్పటికే జిల్లావ్యాప్తంగా పులిమామిడి రాజు సుపరిచితుడే....

**పది మందికి ఉపయోగపడాలనే..**

తాను సంపాదించిన దాంట్లో పది మందికి సేవ చేయాలనే తపనతో స్వచ్ఛందసంస్థను నెలకొల్పాను. అప్పటినుంచి నేటి వరకు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవ చేస్తున్నాను. మరిన్ని సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నాను. అలాగే సామాజిక సేవతోపాటు రాజకీయంగా సేవ చేయాలన్నదే ముందున్న లక్ష్యం అవకాశం వస్తే సంగారెడ్డి జిల్లా ప్రజలకు సేవ చేయడానికి ముందుంటా.

**కుంభకోణం ఆలయంలో ప్రత్యేక పూజలు :**



# ప్రాణాంతకంగా మారిన రైసు మిల్లులు

### చోద్యం చూస్తున్న అధికారులు



**వనపర్తి,డిసెంబర్15,(జనంసాక్షి):**మానవ తప్పిదాలు, అక్రమార్జనకు బలై ప్రజల మరణాలు సంభవిస్తే తప్పా అధికార యంత్రాంగానికి చీమకుట్టని సంఘటనలు నిత్యం ఏదో ఓ చోట జరుగుతూనే ఉన్నాయి. ప్రజారోగ్యానికి ముప్పుగా మారిన రైసు మిల్లులు, ఆయిల్ మిల్లులు, కట్టెల మిషన్లు జనావాసాల మధ్య నడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు కళ్ళుండి కూడా వాటిని చూడడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డులు, వైద్య ఆరోగ్య శాఖ, ఆహార కల్తీ నిరోధక తదితర విభాగాల అధికారులు ఆయా మిల్లుల ఎదురుగుండానే నిత్యం ప్రయాణిస్తూనే ఉంటారు. అయినా ప్రజలకు హాని చేసే మిల్లులు కనబడడం లేదంటే ప్రజల సంక్షేమం పట్ల అధికారుల చిత్తశుద్ధిపై అనుమానాలు ఉత్పన్నం అవుతాయని బాధితులు ఆరోపిస్తున్నారు ఇదే కోవలో జిల్లా కేంద్రమైన వనపర్తి పట్టణ నడిబొడ్డున వెలిసిన మిల్లులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. ప్రజల ఆరోగ్యాలు, ప్రాణాలకు హాని చేస్తున్నందున మిల్లులను తరలించి ప్రజలను కాపాడాలని గత సోమవారం పలు ప్రజా సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో వినతి పత్రాలను అందజేశారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డ్ లోకనాథ్ రెడ్డి మిల్లు, 22వ వార్డు ఫరీద్ మిల్లు, 28వ వార్డు సత్యనారాయణ మిల్, 30 వార్డ్ నాగేందర్ మిల్లు, 31వ వార్డు ప్రతాప్ రెడ్డి మిల్లలతో పాటు పలు ఆయిల్ మిల్లులు కట్టెల మిషన్లు ఉన్నాయి. వీటిపై చాలా రోజులుగా ప్రజలు పలు విధాలుగా ఆందోళనలు చేస్తున్నారు. మిల్లుల దగ్గర రోడ్డుపై వెళ్తున్న పాదచారుల, వాహనదారుల కళ్ళల్లో దుమ్ము పడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి నిత్యం దుమ్ము వెలువరించే ఈ మిల్లులు ప్రజల ఆరోగ్యాన్ని చెడగొడుతున్నాయని అలాగే ఈ మిల్లుల ద్వారా వచ్చే దుమ్ము, దూళి ప్రజల ఇళ్లలోకి, ఇంటి పైకి పడి ప్రతిరోజు గృహినులకు ఇబ్బంది కలిగిస్తుందని ఈ సమస్య తీవ్రతను గుర్తించి స్థానిక ఎమ్మెల్యే గారు జిల్లా కలెక్టర్ గారు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు గొల్ల కురువల చలో హైదరాబాద్



**వనపర్తి,డిసెంబర్15 (జనంసాక్షి):** రాష్ట్రంలో గొల్ల, కురువలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు (సోమవారం) చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జి.దేవేందర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గొల్ల, కురువలందరికీ రూ. 2 లక్షల రూపాయల చొప్పున అర్హత కలిగిన ప్రతి సభ్యుడికీ గొర్రెల యూనిట్స్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అంతకు ముందున్న బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో రాష్ట్ర వ్యాప్తంగా దాపు 80,000 మంది ఒక్కొక్కరు రూ. 43,750 చొప్పున డీడీలు తీసి గొర్రెల కోసం ఎదురు చూసి చూసి విసిగి వేసారిన గొల్ల కురువలందరూ పెద్ద ఎత్తున కాంగ్రెసు కు ఓట్లు వేసి అధికారంలోకి తెచ్చారని గుర్తు చేశారు.ఏడాది గడిచినా ప్రభుత్వం గొల్ల, కురువల సమస్యల సాధన కోసం కృషి చేయకపోవడం దారుణంగా ఉందని విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 350 ఎకరాల భూమిలో విస్తరించి ఉన్న దక్కన్ జాతి గొర్రెల అభివృద్ధి క్షేత్రాన్ని పట్టించుకోని అభివృద్ధి చేయకపోగా, అట్టి భూమిని ఇతర సంస్థలకు దారాదత్తం చేయడం అన్యాయమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గొల్ల, కురవల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన సహకార సంఘాలను పట్టించుకోవడం లేదని, రాష్ట్రం విభజన జరిగి కొత్త జిల్లాలు ఏర్పడి రాష్ట్ర, జిల్లా, స్థానిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాన్ని నియమించి దిశ, దశను చూయించి అభివృద్ధి చేయడం లేదని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా గొర్రెల క్రయ, విక్రయాలకు సంతలు ఉన్న సంతల నుండి వచ్చే ఆదాయాన్ని ఆయా స్థానిక సహకార సంఘాలకు సమకూర్చడం లేదన్నారు. సంతలలో శాస్త్రీయ పద్ధతిలో తూకం వేసి గొర్రెల క్రయ, విక్రయాలను జరిపి మార్కెట్ దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. గొర్రెలకు సీజనల్ వారిగా అనేక రోగాల బారిన పడి చనిపోతున్న సరైన వైద్యం గాని మందులు గాని అందకపోవటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. స్థానికంగా గొర్రెలకు మేత వనరులు లేక అడవులు ఇతర సుదూర ప్రాంతాలకు వలసలు పోయి దిక్కు లేని అభద్రత తో బ్రతుకుతున్నారని, మరోవైపు దొంగల బెడద, ఊర కుక్కల దాడులు అనేక రకాల ప్రమాదాలకు గురై గొర్రెలు, గొర్రెల కాపరులు చనిపోతున్న పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిపరంగా రాత్రనక పగలనక, ఎండనక వాననక, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకొని బతుకుతున్న 50 సంవత్సరాలు దాటిన వృత్తిదారులందరికీ నెలకు రూ. 5000 చొప్పున పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్రెల ఫామ్స్ కోసం నేషనల్ లైవ్ స్టాక్ స్కీం (ఎన్ఎల్ఎం) పథకంలో వృత్తి దారులకు 50% కేటాయించకపోవడం దారుణంగా ఉందన్నారు. స్థానిక బ్యాంకులు గొల్ల కురువలకు సహకరించకపోవడ అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా వృత్తితో సంబంధం లేని వ్యక్తులు బినాములతో కొల్లగొట్టడం జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం పశుసంవర్ధక శాఖ మంత్రిని గాని, పాలకవర్గాన్ని గాని నియమించకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కావున గొల్ల కురువలు వృత్తి పరంగా ఎదుర్కొంటున్న సకల సమస్యల సాధన కోసం ఈ నెల 16 తేదీన రాష్ట్ర రాజధాని లోని ఇందిరాపార్క్ దగ్గర ధర్నా జరుగుతుందని,ఈ ధర్నా కార్యక్రమానికి సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జి.దేవేందర్ కోరారు.

## 31 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్ 2 పరీక్ష

- గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు
- సెక్షన్163 బి ఎన్ఎస్ఎస్ (144సెక్షన్)అమలు.

**వనపర్తి బ్యూరో డిసెంబర్ 15 (జనంసాక్షి):** గ్రూప్ 2 రాత పరీక్షలకు సంబంధించి వనపర్తి జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తనిఖీ చేశారు. పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును పరిశీలించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పాఠశాల, ప్రభుత్వ బాలుర డిగ్రీ, పీజీ కళాశాల తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి, పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మొత్తం 31 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఇక్కడ ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎస్పీ తో పాటు వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, వనపర్తి సీఐ, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శివు గౌడ అంటే అభిమానం, శివు గౌడ్ అంటే ఆప్యాయత, గౌడ అంటే అనురాగం



- శివు గౌడ్ అని పిలిస్తే నేనున్నా అని పలికే నేస్తం
- అంధకారంలో ఆప్తుందవుడు మా శివు గౌడ్
- నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో అష్టశ్వర్యాలతో ఉండాలి మా శివు గౌడ్
- తండోపతండాలుగా తరలి వచ్చిన అభిమానులు
- శుభాకాక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు ఐటం
- ఘనంగా శివగౌడ జన్మదిన వేడుకలు

**కృష్ణ, డిసెంబర్ 15, (జనంసాక్షి) :** మాజీ జెడ్పిటిసి అంజినమ్మ కుమారుడు వైస్ ఎంపీపీ, గురుజాల్ శివరాజ్ పాటిల్ గౌడ జన్మదిన వేడుకలు కృష్ణ మండలం పరిధిలోని కున్సీ, వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు నాయకులు కార్యకర్తలు తండోపతండాలుగా వచ్చి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయి నాయకులు సైతం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పిలిస్తే పలికే మా నేస్తం మా శివు గౌడ్ అంటు కార్యకర్త ఆపదలో ఉంటే ముందుండే నాయకుడు మా శివు గౌడ అని కొనియాడారు.ప్రజల అభిమానంతో ఎల్లవేళలా అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు ఆనందోత్సవాలతో ఉండాలని కోరుకున్నారు.

## కార్యకర్త పెళ్ళి వేడుకలో ఎమ్మెల్యే మెగా రెడ్డి



**ఖిల్లా ఘనపురం 15 డిసెంబర్ (జనంసాక్షి) :**ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని కమలోదిన్పూర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వంశీ వివాహనికి స్థానిక శాసన సభ్యులు తుడి మేఘా రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో హాజరై నూతన వధువరులను అశ్విరాధిం చారు.ఎమ్మెల్యే వెంట పెబ్బేర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ స్థానిక మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, గంజాయి రమేష్, రామకృష్ణ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్యామ్, కృష్ణయ్య, మున్నూరు జయాకర్, దేవన్న, ఆగారం ప్రకాష్, మాసయ్య, మునుగాల బాబు, లక్ష్మారెడ్డి, అజీమ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్, గౌస్, ముజాహిద్, పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**కల్వకుర్తి డిసెంబర్ 15 (జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణంలోని మెనో నైట్ బ్రదర్ అండ్ వర్కంటిన్ మెమోరియల్ ఎం బి చర్చ్ లో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు స్త్రీల కూటమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల నేపథ్యంలో చర్చిని శోభాయానంగా రంగు రంగుల లైట్లతో అలంకరించారు. పాస్టర్, రెవరెండ్, జేబీ రాజు జ్యోతి పాస్టర్ అమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు క్రైస్తవులు ఎంబి సంఘం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యేసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రార్థనలు గీతాలాపనలు చేశారు. అనంతరం క్రిస్మస్ కేక్ ను పాస్టర్ అమ్మ జ్యోతి పాస్టర్ అమ్మ ఎంబి సంఘం చైర్మన్ జోహాన్న ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శోభ, కవిత, సుభాషిని, వైడూర్య స్వరాజ్యం, సుగుణమ్మ, పద్మ టీచర్, బాలమణి, పద్మ, ఇందిరా, శ్యామల, కరుణా, శారా, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

## ఇరు గ్రామాలలో బీజేపీ బూత్ కమిటీల ఎన్నికలు



**కోహెడ డిసెంబర్ 15, (జనంసాక్షి):** మండలంలోని నాగ సముద్రాల, బత్తులవానిపల్లి గ్రామాల బిజెపి పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా నాగ సముద్రాల గ్రామంలో బూత్ కమిటీ ఎన్నికల సమావేశం ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే గ్రామంలో పార్టీని పటిష్టపరిచేందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం కోరారు.నాగ సముద్రాల గ్రామ 120 వ,బిజెపి బూత్ అధ్యక్షునిగా పెందోట ఆనంద్, బత్తుల వానిపల్లి గ్రామ 121 బిజెపిబూత్ అధ్యక్షునిగా మారెల్ల కరుణాకర్ లను ఇరు గ్రామాల కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి శక్తికేంద్రం బూత్ ఎన్నికల ఇంచార్జి మ్యాకల రజినీకాంత్ రెడ్డి, ఎన్నికైన బూత్ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పార్నంది బాబు, మంగలారపు రాజ్ కుమార్, అన్నబోయిన రాజయ్య, కుడుముల శ్రీకాంత్, కళారీ రంజిత్, చామంతుల మహేందర్, మంద బాబు, గుమ్ముటాల మహేందర్, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ



**ఉర్కొండ డిసెంబర్ 15 (జనంసాక్షి):**
మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన బండారు లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన గ్రామ సర్పంచ్ సునీత సాంబశివుడు, బిఅర్ఎస్ నాయకులు కలిసి మృతుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. పరామర్శించిన వారిలో గ్రామసర్పంచ్ సునీత శాంబశివుడు, బిఆర్ఎస్ నాయకులు బచ్చల కూర రమేష్ (బికేఆర్) మాజీ సర్పంచులు పోలె వెంకటయ్య, పుచ్చకాయలు గోవర్ధన్ రెడ్డి, నాయకులు తడెం శివుడు, బి.నరసింహ, అబ్దుల్ రహమాన్, నురద్దీన్, చుక్క పర్వతాలు, రమేష్, గజ్జల లింగం, కే.సత్యం, అర్ బంగారు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## హరీష్ రావు చేతుల మీదుగా అదనపు గదికి భూమి పూజ



**వెల్దుర్తి, డిసెంబర్ 15, (జనంసాక్షి) :** వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ గ్రామానికి చెందిన వంచ భూపాల్ రెడ్డి 18వ మహా పడిపూజ కార్యక్రమం తూప్రాన్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుతో పాటు నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేదపండితులు వారికి ఆశీర్వచనాలు తోపాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం స్టేషన్ శ్రీనివాస్ తన సొంత నిధులతో ఒక సొంత అదనపు గదిని నిర్మించడానికి పూనుకోగా ఈరోజు ఆ అదనపు గదికి మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ తో పాటు శివంపేట మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి తో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాలలో కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభం



**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 15 (జనంసాక్షి) :**జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కంటి ఆపరేషన్ థియేటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హస్పిటల్ నందు కంటి ఆపరేషన్ థియేటర్ ను గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఆధునిక కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ సౌకర్యం లభించడం వల్ల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా, సమయం, ఖర్చు ఆదా అవుతుందని,కంటి సమస్యలకు సంబంధించిన సమస్యలను ఇక్కడే పరిష్కరించుకోవచని తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని విభాగాల వైద్యులు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన ఉత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభం ద్వారా ప్రజలు స్థానికంగానే అత్యుత్తమ వైద్య సేవలు పొందే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిడెంట్ వినోద్ కుమార్, ఏఈ రహీముద్దీన్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లాలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలు



**ఖిల్లా ఘనపురం 15 డిసెంబర్ (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం స్థానిక బస్టాండ్ ఆవరణలో భారతరత్న భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభ్ భాయి పటేల్ వర్ధంతి వేడుకలు ఆదివారం సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, గోపి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయో ద్యమానికి ఆకర్షితుడై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకొని బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారని స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టాడు స్వాతంత్ర్యానంతరం జవహార్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కేంద్ర మంత్రి మండలిలో హెూంశాఖ మంత్రి గానూ ఉప ప్రధాన మంత్రి గానూ ఎన్నో పదవి బాధ్యతలను నిర్వహించాడు ఈ దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని గోపి కొనియాడారు, ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దాసర్ల భూమయ్య, మూలగల బాబు, మంగలి ఆశన్న, బెస్త శివ, విజయ్ కుమార్, శివ శంకర్, బెస్త భాస్కర్, డ్రైవర్ రాములు, మంగలి నరేందర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, డిసెంబర్15, (జనంసాక్షి):** మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం పలువురి నివాసాల్లో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొని పూజలు చేశారు. వనపర్తి మండలంలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన విష్ణు వర్ధన్ రెడ్డి స్వగృహంలో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు.చిట్యాల క్రాస్ రోడ్ దగ్గర నూతనంగా నిర్మించిన దేశినేని శ్యామలమ్మ స్మారక ఏసీ కన్వెన్షన్ హాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రితో పాటు మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. కన్వెషన్ యజమానులు మాజీ సర్పంచులు దేశినేని విష్ణువర్ధన్ రావు, భాను ప్రకాశ్ రావులకు శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ జరిగన సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని పూజలు చేశారు.కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, జిల్లా గొర్రెల కాపరుల సంఘ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, వనపర్తి మండల పార్టీ అధ్యక్షులు కే. మాణిక్యం, సింగల్ విండో అధ్యక్షులు వెంకట్రావు, రఘువర్ధన్ రెడ్డి, నాయకులు ఉస్మాన్, జాత్రు నాయక్, దేగ మహేశ్వర్ రెడ్డి, ధర్మ నాయక్, రవి ప్రకాష్ రెడ్డి, మాధవరెడ్డి, నరేష్, శంకర్ నాయక్, సంపత్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ శారద, ఆశన్న, నాయుడు గోపాల్ నాయక్, జయరాములు నాయక్, శ్యామ్ యాదవ్, గ్రామ అధ్యక్షులు రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

- **జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్.**



**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 15 (జనంసాక్షి):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2, పరీక్షల నేపథ్యంలో ఈనెల 16న సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఆదివారంఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అధికారులు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2, పరీక్షల విధులలో ఉన్నందున ఎవరు అందుబాటులో ఉండరని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ సోమవారం నిర్వహించి ప్రజావాణికి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## జూపల్లి మాజీ సర్పంచ్ జంగయ్య యాదవ్ సేవలు మరువలేనివి



- **మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తఫాముజ్జు**

**చారకొండ, డిసెంబర్ 15 (జనంసాక్షి):** మండలంలోని జూపల్లి మాజీ సర్పంచ్ నకిన మౌని జంగయ్య యాదవ్ సేవలు మరవలేనిదని కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తఫా ముజ్జుబాయ్ అన్నారు. ఆదివారం మండలంలోని జూపల్లిలో మాజీ సర్పంచ్ నాకినమోని జంగయ్య యాదవ్ 3వ వర్ధంతి వేడుకలు పలువురు నాయకులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నకినమోని జంగయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగయ్య యాదవ్ గ్రామానికి సర్పంచ్ గా ఉండి అనేక అభివృద్ధి పనులు నిర్వహించారని అన్నారు నిరంతరం ప్రజాసేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, జంగయ్య, వెంకటయ్య, సిరాజ్, గోపాల్, దేవేందర్, సాయిలు, సైదులు, నకినమోని కార్తీక్ యాదవ్, రాజు, మల్లికార్జున్, దశరథం, అంజి, రామస్వామి, తిరుపతి, శ్రీకాంత్, జహంగీర్, ఈదమయ్య, శేఖర్, కృష్ణయ్య, అల్లాజి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర 4వ మహాసభల విజయవంతానికి సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

**చిలప్ చేడ్ డిసెంబర్ 15,(జనంసాక్షి):** సిపిఎం రాష్ట్ర మహాసభల సంధర్భంగా ఆదివారం అజ్జమర్రి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర 4వ మహాసభల విజయవంతానికి విరాళాలు సేకరించడం జరుగుతుందని సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ. మల్లేశం అన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... సిపిఎం జాతీయ గుర్తింపు కలిగి, నిరంతరం పేదల, కార్మికుల, ఉద్యోగుల, కష్టజీవుల హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ సిపిఎం అని అన్నారు. ప్రజాస్వామ్యం, లౌక విధానం, సామాజిక న్యాయం కోసం అంకితభావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపియమన్నారు. మెదక్ జిల్లాకు మంజీరా జలాలు, సాగు, త్రాగునీరు ఇవ్వాలని, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని సిపిఎం పోరాడిందన్నారు.



జిల్లాలో పోడు భూములు, ధరణి సమస్యలు, ఇతర భూ సమస్యలు కార్మికుల కనీస వేతనాల గురించి సిపిఎం పోరాడుతుందన్నారు. విద్య, వైద్యం, ఇళ్ల స్థలాలు, రోడ్లు, కాళేశ్వరం కాలువల నిర్మాణం హైవేలో భూములు కోల్పోయిన నిర్వహితుల రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని రైతులు, కార్మిక సమస్యలు, విద్యార్థులు, యువకులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిత్యం ముందుండి పోరాడుతుందన్నారు. మొదటిసారిగా ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి పట్టణంలో సిపిఎం రాష్ట్ర మహాసభలు 2025 జనవరి 25 నుండి 28 తేదీలపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి వెయ్యి మంది ప్రతినిధుల దాకా హాజరవుతారన్నారు. కావున ప్రజల కోసం పోరాడే సిపిఎం పార్టీకి ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు, మల్లేశం, నాయకులు శేఖర్, నర్సింలు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో ఉచిత వైద్య శిబిరం





**సదాశివపేట డిసెంబర్ 15, (జనంసాక్షి) :** నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచితంగా వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు అన్నారు. పట్టణంలో 11వ వార్డులో వార్డు కౌన్సిలర్ ఓదెల రాజేశ్వరి మాణిక్ రావు ఆధ్వర్యంలో ఆదివారం ప్రభు మందిర్ ఆవరణలో సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓదెల మాణిక్ రావు మాట్లాడుతూ ప్రజలు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షాలను నిర్వహించడం ద్వారా ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. కిడ్నీ గుండె సమస్యలను ఎప్పటికీ నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. రక్తపోటు మధుమేహం నియంత్రణలో ఒప్పుకోవడానికి సాధ్యమవుతుందని అన్నారు. సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఓదెల రాజేశ్వరి, వెంకటేష్, నర్సింలు, చిదానందం, వైద్యులు, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**తూప్రాన్ డిసెంబర్ 15, (జనంసాక్షి):** గురు పౌర్ణమి సందర్భంగా గురు పౌర్ణమి వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి సాయిబాబా దేవాలయంలో సాయిబాబా సంస్థ నిర్వాహకుల ఆధ్వర్యంలో వేడుకలు పండుగగా జరిగాయి సత్య వ్రతం నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు వెంకటాపూర్ శివారులో గల లలితా పరమేశ్వరి దేవాలయంలో సోమయాజుల రవీందర్ శర్మ ఆధ్వర్యంలో దత్తాత్రేయ స్వామి ఆలయం వద్ద గురుపౌర్ణమి వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు నిర్వహించారు అమ్మవారి ఆశీస్సులతో జన్మించిన బిడ్డలను తులాభారం నిర్వహించారు తూపంలోని గీతా మందిలో శబరిమత ఆలయం వద్ద గురుపూజ వేడుకలు ఘనంగా జరిగాయి శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక అభిషేకం అర్చన కార్యక్రమాలు వేద పండితులు ఉదయ్ కుమార్ శర్మ నిర్వహించారు.

# కోరిన కోరికలు తీర్చే దేవుడు అయ్యప్ప స్వామి





- **మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**

**తూప్రాన్ డిసెంబర్ 15(జనంసాక్షి):** కోరిన కోరికలు తీర్చే దేవుడు అయ్యప్ప స్వామి అని రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తెలిపారు తూప్రాన్ అయ్యప్ప దేవాలయంలో వెల్దుర్తి మండల బి ఆర్ఎస్ అధ్యక్షులు భూపతి రెడ్డి 18వ మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చి అయ్యప్ప స్వామిని ప్రత్యేక దర్శనం చేసుకుని పూజలు చేశారు అయ్యప్ప స్వామికి అభిషేకం చేశారు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో ఉండాలని అయ్యప్ప స్వామి కోరుకున్నట్లు తెలిపారు అనంతరం అయ్యప్ప దేవాలయంలోని గణపతి సుబ్రహ్మణ్య స్వామి హనుమాన్ దేవాలయం సందర్శించి పూజలు చేశారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాజీ అటవీ శాఖ చైర్మన్ ప్రతాపరెడ్డి శివంపేట పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి జిల్లా ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షులు కల్లూరు హరికృష్ణ అయ్యప్ప దేవాలయ నిర్మాత మహేష్ గురు స్వామి ఆలయ నిర్వాహకులు గురుస్వాములు శ్రీనివాస్ గౌడ్ గురుస్వామి బజారు రూపేష్ గురుస్వామి టిఆర్ఎస్ నాయకులు చంద్ర గౌడ్ మండల బి ఆర్ఎస్ అధ్యక్షులు బాబుల్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ రఘువీందర్ గౌడ్ కృష్ణ గౌడ్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి కృష్ణారెడ్డి మల్లారెడ్డి యాద గౌడ్ చింతల లచ్చిరెడ్డి తూప్రాన్ శివంపేట వెల్దుర్తి మండలాలకు చెందిన గురుస్వాములు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ దత్తాత్రేయ జయంతి వేడుకల్లో పీసీసీ సభ్యులు కె.శ్రీనివాస్





**నాగల్గిద్ద డిసెంబర్ 15 (జనంసాక్షి):** నాగల్గిద్దా మండల్ కేంద్రములో గల శివాలయంలో ఆదివారం శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకల సందర్భంగా దత్తాత్రేయ స్వామిని పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయంలో జరుగుతున్న భజన కార్యక్రమంలో పాల్గొని అంబదాస్ మహారాజ్ ఆశీర్వాదం తీసుకున్నారు. వారితో నాగల్గిద్దా మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, పైఏసియస్ చైర్మన్ శ్రీకాంత్, సంజీవ్ పటేల్, షార్దప్ప శేరికర్, కొండల్ రెడ్డి, శివకుమార్, సురేష్ షెట్, బక్షిరాం నాయక్ తదితరులు ఉన్నారు.

# గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించిన సిద్దిపేట పోలీస్ కమిషనర్



**సిద్దిపేట బ్యూరో డిసెంబర్ 15, (జనంసాక్షి):** గ్రూప్-2 పరీక్షల సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని సందర్శించి అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు సిద్దిపేట పట్టణంలో ఉన్న సిద్దిపేట వన్, టౌన్ టూ టౌన్, 3 టౌన్, పోలీస్ స్టేషన్ల పరిధిలో 37 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 315 మంది అధికారుల మరియు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# చేర్యాల గౌతమి ఒకేషనల్ హాస్టల్ ను అధికారులు సందర్శించాలి




**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 15 :** చేర్యాల పట్టణంలో ఉన్న గౌతమి ఎడ్యుకేషనల్ సోసైటీ హాస్టల్‌ను విద్యాశాఖ అధికారులు సందర్శించాలని చేర్యాల ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి తాడూరు భరత్ కుమార్ కోరారు. ఆదివారం చేర్యాల మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ. హాస్టల్ విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## తీపి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 15 (జనంసాక్షి):** ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తను చదువుకునే రోజులు చేసే అల్లరి. స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు. వారితో కలిసి ఆడిన ఆటలు. చిన్న చిన్న గ్యాంగ్‌లు. అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 22 సంవత్సరాల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రంగంపేట ఉన్నత పాఠశాల 10వ తరగతి 2002-2003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు. 2002-2003 విద్యా సంవత్సరం నాటి పూర్వపు విద్యార్థులు మెదక్ జిల్లా కొల్చారం మండలం సంగాయిపేట శివారులోని పోలంపల్లి పెంటయ్య ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది . వాట్సప్ వేదికగా గత కొన్ని నెలలుగా మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ సందడి చేశారు. అలనాటి ఉపాధ్యాయులు ప్రభు, సుధాకర్, శారద, కృపాకర్ రెడ్డి, సురేందర్ గౌడ్, వెంకట్ రాజ్ లను పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సుమారు 22 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివి వేరువేరు వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరినీ ఒకచోట కూర్చి కార్యక్రమం దిగ్విజయం చేసిన ఘన్పూర్ సాయిలు, రంగంపేట సతీష్, పైతర ప్రభాకర్ లను పలువురు అభినందించారు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాస రావు






**గద్వాల నడిగడ్డ, నవంబర్ 15(జనంసాక్షి):** ఆదివారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమైన గ్రూప్ 2 మొదటి సేషన్స్ పరీక్ష నేపద్యంలో జిల్లా కలెక్టర్ బి.ఏం.సంతోష్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు జిల్లా కేంద్రంలోని జ్ఞాన ప్రభ జూనియర్ కళాశాల,నవోదయ డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి పలుసూచనలు చేశారు. జిల్లా లో 25 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్ల కల్పించడం తో పాటు పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలియజేశారు.

# 108 అంబులెన్స్ మంజూరు కాంగ్రెస్ ప్రభుత్వానిది

- **కొల్చారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్**



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 15 (జనంసాక్షి):** కొంతమంది టిఆర్ఎస్ నాయకులు మేం చెప్తేనే కొల్చారం మండలానికి 108 వస్తుందని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని, గతంలో 10 సంవత్సరాల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం మంత్రులు మరియు ఎమ్మెల్యేలు ఇప్పటివరకు 108 గురించి ఎందుకు ఆలోచించలేరని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో భాగంగా జిల్లా సమీక్ష సమావేశాలు పెడుతూ జిల్లాలో క్షుణ్ణంగా అధికారులకు నుంచి ఎక్కడ ఏ అవసరాలున్న మంత్రివర్యులు, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిల ద్వారా సమస్యల సేకరించి వెను వెంటనే వాటిని పరిష్కరించే దిశగా మా ప్రజా ప్రభుత్వ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 108 అంబులెన్స్ సర్వీస్ మంజూరు కూడా అందులో భాగంగానే మంజూరు చేయించినం దుకు ముఖ్య మంత్రికి, జిల్లా ఇన్చార్జి మంత్రి, మంత్రులకు నర్సాపూర్ ఇంచా ర్జికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వం పరిపాలనలో అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎలాంటి వైన మంజూరులైన అది మా ప్రజా ప్రభుత్వాన్ని నడిపి స్తున్న మా నాయకు డు రేవంత్ రెడ్డి కే దక్కుతుం దని లేనిపోని మాటలు చెప్పే టిఆర్ఎస్ నాయకులకు హెచ్చరిస్తున్నామన్నారు. గత పది ఏళ్ల పరిపాలన మీరు చేసిన అన్యాయాలు, అరాచకాలు ప్రజల పట్ల మీరు చేసిన అన్యాయాలు అందరికీ తెలిసిందే అన్నారు. మీరు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మేస్థితిలో లేరని, మీ మాయమాటలు ఎవ్వరూ కూడా నమ్మరని ఈ సందర్భంగా వారికి సూచిస్తున్నామన్నారు. గత పది ఏళ్ల పాలనలో 108 అంబులెన్స్ గురించి మీరు ఎందుకు ప్రస్తావించ లేదని, ఎందుకు మంజూరు చేయించలేదని ఈ సందర్భంగా వారిని ప్రశ్నిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గాని, నియోజక వర్గంలో కానీ, జిల్లాలో గాని మండలంలో కానీ ఏ అభివృద్ధి జరిగినా ఏ కార్యక్రమం చేపట్టిన అది మా ప్రజా ప్రభుత్వ విజయమని మా ప్రజా ప్రభుత్వం నడిపిస్తున్న మా రేవంత్ రెడ్డి గారిదేనని ప్రజలు నమ్మకంతో ఉన్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సన్నాళ్లకు 500 రూపాయలు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకున్న రైతు బాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మునుముందు రైతులకు ఇంకెన్నో లాభదాయక పథకాలు తీసుకువచ్చి రాష్ట్రంలో రైతులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఈ ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వం చేపడుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ



**శివ్వంపేట డిసెంబర్ 15 (జనంసాక్షి):** కలియుగ ప్రత్యక్ష దైవం, హరిహరుల ముద్దుల తనయుడు, అయ్యప్ప స్వామి మహా పడిపూజ మండల పరిధిలోని కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన గైనిబైటి ప్రవీణ్ కుమార్ గౌడ్ గురుస్వామి నివాసంలో అయ్యప్ప మహా పడిపూజ ఆదివారం కన్నుల పండుగ జరిగింది. ఈ పడిపూజ కేరళ మోహన్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో భాగంగా మొదటగా గణపతి పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ ఆ తదుపరి అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం, పసుపు,కుంకుమ, చందన, భస్మ అభిషేకం, వివిధ పళ్ళ రసాల అభిషేకం, ఆ తదుపరి పడి పాటతో పడిపూజ చేపట్టారు. అనంతరం మంగళహారతి మంత్రపుష్పాలు పాటించారు. ఈ పూజాలో చెన్నాపూర్, పెద్దగొట్టిముక్ల గ్రామాలకు చెందిన మామిడి నర్సారెడ్డి, బోళ్ల భిక్షపతి భజన బృందం వారు అయ్యప్ప భక్తి సంకీర్తనలు ఆలపించారు. అవి చూపారులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పడిపూజ హాజరైన అయ్యప్ప స్వామి భక్తులకు, మాలధారణ స్వాములకు అన్నదానం చేశారు.

### పూజకు హాజరైన ఎమ్మెల్యే

మండల పరిధిలోని కొంతాన్ పల్లి మాజీ సర్పంచ్ గైనభైటి శ్రీనివాస్ గౌడ్ ఇంటి వద్ద జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, కొత్తపేట యాదాగౌడ్ భిక్షపతి రెడ్డి, మహిపాల్ రెడ్డి, అయ్యప్ప గురు స్వాములు ధర్పల్లి కృష్ణ, వజ్జ శ్రీనివాస్, వజ్జ సత్యనారాయణ, వజ్జరాజు, వజ్జ రమేష్, పంబల సందీప్, వజ్జ హరీష్, వజ్జ ప్రవీణ్, అజయ్, మంబాపూర్ శీను, వెల్దుర్తి యాదగిరి, కొత్త కుమ్మరి ప్రకాష్, కొత్త కుమ్మరి ప్రవీణ్, రేవంత్, జోగని నవీన్, వంజరి సాయి, వీ. సాయి, రుస్తుంపేట సాయి, బాలజీ శబాష్ పల్లి సురేష్, బాబు అలాగే గైనిభైటి శ్రీనివాస్ గౌడ్, గైనిభైటి శ్రీధర్ గౌడ్, గైనిభైటి భాస్కర్ గౌడ్, గైనిభైటి ఆంజనేయులు గౌడ్, గైనిభైటి ప్రవీణ్ కుమార్ గౌడ్ అయ్యప్ప స్వాములతో పాటు సాధారణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్గిలో.."మల్లన్నకు పల్లకి సేవ ఊరేగింపు"..!



**న్యాల్ కల్, డిసెంబర్ 15, (జనంసాక్షి) :** తెలంగాణ - కర్ణాటక సరిహద్దు, మండలంలోని మల్గి గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు చివరి రోజు ఘనంగా జరిగాయి. ఈ నెల 7న ప్రారంభ మైన ఉత్సవాలు ఆదివారం బోనాల ఊరేగింపు, శ్రీ మల్లన్న స్వామికి పల్లకి సేవ ఊరేగింపును ఉత్సవ నిర్వాహకులు, భక్తులు ఘనంగా చేపట్టారు. ఉదయం గ్రామం నుండి మొదలు కొని దాదాపు మూడున్నర కిలో మీటర్ల దూరంలో ఉన్న మల్లన్న స్వామి ఆలయం వరకు 'పల్లకి ఊరేగింపు"ను ప్రత్యేకంగా భజనలు చేస్తూ, ఆట పాటలతో ఆలయం వరకు బయలు దేరారు. స్థానిక భక్తులతో పాటు సమీపంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు మహా ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జడ్గొండ మారుతి, భక్తులు శివానంద శ్రీపతి, నరసింహారెడ్డి, సిద్ధారెడ్డి, రాజు, విట్టల్, రాజు, సంజీవరెడ్డి, మొగులప్ప, మాణిక్, ప్రతాపరెడ్డి, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫోన్ డిపాజిట్ కొరకు రూ. 50 వసూలు

- **వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇచ్చేయాలి**
- **గ్రూప్ 2 పరీక్ష కేంద్రం ఆకస్మిక**
- **అదనపు కలెక్టర్ చంద్రశేఖర్.**



**సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 15 (జనంసాక్షి):** సంగారెడ్డి ఎమ్మెన్నార్ కళాశాలలో గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో సెల్ఫోన్ డిపాజిట్, లగేజీ డిపాజిట్ ల కోసం డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందడంతో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.అభ్యర్థులు సెల్ఫోన్ డిపాజిట్ కొరకు రూ. 50 వసూలు చేస్తున్నట్టు అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.లగేజీ సెల్ఫోన్ లు భద్రపరచడానికి ఎలాంటి రుసుములు వసూలు చేయొద్దని సిబ్బందిని, కళాశాల యజమాన్యం ను ఆదేశించారు. అభ్యర్థుల నుండి తీసుకున్న డబ్బులు ఇచ్చివేయాలని సూచించారు. గ్రూప్ 2 పరీక్ష నిర్వహిస్తున్న కేంద్రాలలో సెల్ఫోన్ డిపాజిట్ కోసం ఎలాంటి డబ్బులు వసూలు చేయొద్దు అనే ఒక ప్రకటన విడుదల చేశారు.

# మొదటి రోజు పరీక్ష ప్రశాంతం

- గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్
- అంధ అభ్యర్థిని ప్రత్యేకంగా పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని గ్రూప్ -2 పరీక్షా కేంద్రాలను ఆదివారం జరిగిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం మొత్తం 3వేల994 మంది అభ్యర్థులకు 2వేల 52 మంది, మధ్యాహ్నం 3 వేల 994 మందికిక్2వేల 46 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. పట్టణం లోని బ్రిలియంట్, శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న గ్రూప్2 పరీక్షా సరళిని కలెక్టర్ పర్యవేక్షించారు. ఆయా కేంద్రాలలో ఆదివారం నాటి పరీక్షకు ఎంతమంది అభ్యర్థులు హాజరయ్యారు? ఎంత మంది గైర్హాజరు అయ్యారని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణ గదులను, వైద్య, ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. అయితే శిశు మందిర్ పాఠశాల కేంద్రంలో ఓ అంధత్వ అభ్యర్థి సహాయ కురాలి సహాయంతో పరీక్ష రాస్తుండటాన్ని కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓఎంఆర్) పత్రాలను ఎలా తీసుకు వెళ్తారని, రూట్ అధికారి ఎవరు అని ఆ కేంద్ర అధికారిని అడిగి తెలుసుకున్నారు.

## ప్రసాదం కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్



**మల్దకల్ డిసెంబర్15 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి భక్తులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. ఆలయ వ్యవస్థాపక వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు చేతుల మీదుగా ప్రసాద కేంద్రాన్ని ప్రారంభించారు. ఆలయ అర్చకులు మధుసూదనా చార్యులు పూజా చేసి భక్తులకు ప్రసాదం అందజేశారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు బాదం శ్రీనివా సులు, మారం నాగరాజు, చంద్రశేఖర రావు, మనసాని నాగరాజు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావ్ పూలే బీసీ సంఘం సభ్యత్వ ప్రారంభం



**మక్తల్ డిసెంబర్ 15 (జనంసాక్షి) :** మహాత్మా జ్యోతిరావ్ పూలే బీసీ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ని పార్టీలు ఉన్నప్పటికీ మన హక్కుల కొరకు మహాత్మా జ్యోతిరావ్ పూలే బీసీ సంఘం పోరాటం చేస్తుందని అన్నారు. బడుగు బలహీన వర్గాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు అందరూ ఏకీకృతమైతేనే రాజ్యాధికారం సాధ్యం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహాత్మ జ్యోతిలోపులే బీసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ మైనారిటీల పక్షాన పోరాడాలనే ఆలోచనతో 2012లో సంఘాన్ని స్థాపించడం జరిగిందని తెలిపారు. సంఘం పక్షాన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కొరకు అనునిత్యం తోడ్పాటు నందిస్తూ ముందుకు తీసుకుపోతున్నాం. ఐక్యమత్యమే బలం అనే నినాదంతో ముందుకెళ్తే తప్ప గమ్యం చేరలేము జనాభాలో 95% ఉన్న మనం రాజ్యాధికారంలో 10% కూడా లేకపోవడం సిగ్గుపడాల్సిన అవసరం ఉందన్నారు. అగ్రవర్ణాలకు ఓటు బ్యాంకుగా మారడమే మనం చేస్తున్న పొరపాటు ఇకనుండి మన ఓటుని మనమే వేసుకుందాం రాజ్యాధికారం సాధిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ పట్టణ అధ్యక్షుడు గుంటి రఘు సాగర్, నజీర్ టైలర్, కురువ ఆంజనేయులు, రాఘవేందర్, జే భీమేష్, మంగలి వెంకటేష్, కిజర్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలి





- బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి):** త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు తమ సత్తా చాటి అత్యధిక స్థానాలు గెలవాలని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్ అన్నారు. బీసీ సమాజ్ దేవరకద్ర కమిటీ ఆధ్వర్యంలో కౌకుంట్ల మండల కేంద్రంలో ఆదివారం జరిగిన బీసీ కులాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ మన ఓటు మనమే వేసుకొని స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్తులో జరుగబోయే ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో మనమే కీలకం కావాలని, బీసీ విద్యార్థులను నిరుద్యో గులుగా మార్చుతున్న ఈడబ్ల్యూఎస్ జీవో 29 లను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవరకద్ర నియోజకవర్గంలో అత్యధికంగా బీసీ లు ఉన్నారని, భవిష్యత్తులో దేవరకద్ర ఎమ్మెల్యేగా బీసీలే గెలుపొందుతారని అన్నారు. బీసీ నాయకుడు గొల్ల ఆంజనే యులు మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ లు అందరూ ఐకమత్యంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ దేవరకద్ర కన్వీనర్ బి. శేఖర్, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ ఆంజనేయులు, నాయకులు జహం గీర్, గోపాల్ సాగర్, మాజీ ఎంపీటీసీ కిష్టన్న, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రావు, చందు గౌడ్, కావలి శేఖర్, ఉల్లి నరేష్, బజారు శ్రీనివాసులు,కథలయ్య, ఇస్రం పల్లి యాదయ్య, పేరూరు ఖలీల్, రాజోలి రాములు, ముచ్చింతల శ్రీనివాస్ యాదవ్, శాలివాహన సంఘం మండల అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచడాన్ని హర్షం వ్యక్తం చేసిన మల్లన్న జిల్లా టీం





**నాగర్ కర్నూల్, ఆర్సీ, డిసెంబర్ 15(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా లోని బాలుర(ఎ) హాస్టల్ ను ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా తీన్మార్ మల్లన్న టీం సందర్శించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు పరశురాం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కు విద్యార్థుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచిందని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి వారి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అలాగే పదవ తరగతి విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాధించి మీ యొక్క హాస్టల్ కి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు శివ, సల్మాన్, వసీం తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి):** దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా ఆదివారం మహబూబ్ నగర్ పట్టణం లోని తూర్పు కమాన్ దగ్గర కొలువైన శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో జరిగిన దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకల్లో, వీరన్నపేట డబుల్ బెడ్ రూమ్ కాలనీలో కొలువైన దత్తాత్రేయ స్వామి పూజా కార్యక్రమాల్లో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండా లని, దత్తాత్రేయ స్వామి కరుణ కటాక్షం భక్తులందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకు వేద ఆశీ ర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, లీడర్ రఘు, బండి మల్లేష్, నరేష్, గుండా మనోహర్, బురుజు సుధాకర్ రెడ్డి, గౌలి, చంద్రకాంత్, పాలమూరు కృష్ణయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

## సామూహిక హనుమాన్ చాలీసాతో పులకించిన నారాయణపేట





- సనాతన ధర్మం కాపాడే భాధ్యత అందరిది
- హిందూ ఐక్య వేదిక కన్వీనర్ డాక్టర్ రాంబాబు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** సామూహిక హనుమాన్ చాలీసా ప్రవచనంతో నారాయణపేట పట్టణం పులకించి పోయింది. శనివారం రాత్రి స్థానిక శ్రీ బసవేశ్వర దేవాలయం దగ్గర జరిగిన సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం లో పెద్ద సంఖ్యలో మహిళలు,చిన్నారులు,భక్తులు పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం పాటించారు. హనుమాన్ చాలీసా విశిష్టత, ప్రాముఖ్యత గురించి హిందూ ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ శ్రీ రాంబాబు భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. కుల, వర్ణ ,రాజకీయ విభేదాలు లేకుండా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిందిగా కోరారు. ఆర్ఎస్ఎస్ సంఘ్ చాలక్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి శనివారం అన్ని హనుమాన్ దేవాలయాలలో హనుమాన్ చాలీసా పారాయ ణం జరుగుతున్నదని,ఇకనుండి ప్రతినెల చివరి శనివారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం పట్టణంలోని ఒక దేవాలయం ప్రాంగణంలో జరుగుతుందని తెలిపారు. ఆధ్యాత్మిక ధార్మిక చింతన వల్ల మానవ వికాసం ,బుద్ధి వికాసం జరుగుతుందని వివరించారు,ఈ కార్యక్ర మానికి విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, హిందూ ఐక్యవేదిక సభ్యులు ,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు

- పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్, అదంపు కలెక్టర్లు.
- మొదటి సెషన్ పరీక్షకు 48శాతం మంది హాజరు
- రెండవ సెషన్ పరీక్షకు-47.4 శాతం హాజరు.





**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 15 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని సెంట్ ఆంథోనీ , పయనీర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎమ్మెన్నార్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో 41 పరీక్ష కేంద్రంలో 15218, మంది అభ్యర్థులకు గాను పేపర్ 1 పరీక్షకు7359 మంది హాజరు కాగా 7859 మంది గైర్హాజరు అయ్యారు. పేపర్ 2 పరీక్షకు 7206 మంది పరీక్షకు హాజరు కాగా 8012 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజర య్యారు. మొదటి సెషన్ పరీక్షకు 48 శాతం మంది విద్యార్థులు హాజరు అయ్యారు 42 శాతం మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయినట్లు అధికారులు తెలిపారు. పేపర్ 2(రెండవ సెషన్) పరీక్షకు 47.4 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అయ్యారని అధికారులు తెలిపారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వల్లూరు క్రాంతి వెల్లడించారు.

# అట్టహాసంగా బండి షిడి

- కర్ణాటక, మహారాష్ట్రల నుంచి భక్తులు హాజరు..

**నారాయణఖేడ్ డిసెంబర్ 15, (జనంసాక్షి):** నారాయణఖేడ్ మండల పరిధిలోని అనంతసాగర్ (మైలారం) గ్రామంలో ఆదివారం బండి షిడి కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. దైవభక్తి ముందు సాహస బాల దూరాన్ని అనంతసాగర్ గ్రామస్తులు నిర్వహించారు. మల్లన్న జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బండి షిడి ప్రదర్శన విశేషం ఆకట్టుకుంది. పొడవటి కర్రతో మనిషిని వేలాడదీసి బండికి కట్టి దేవాలయం చుట్టూ ఐదు ప్రదర్శనలు చేస్తారు. గ్రామానికి చెందిన ఒగ్గు కుటుంబం వారు మాత్రమే బండి షిడి ప్రదర్శన పాల్గొంటారు. ఈ జాతర పురస్కరించుకొని కళ్యాణం కమనీయం, శివ సత్తుల ప్రదర్శన, వీధి నాటకాలు, గుండం స్నానం, పోతరాజుల నాట్యంలో ఊరేగింపు,బోనాలు, బండ్ల ఊరేగింపు కూడా నిర్వహిస్తారు. అనంతసాగర్ మాదిరిగనే కర్ణాటకలోని మైలారంలోని ఇలాంటి ప్రదర్శన ఇదే రోజు నిర్వహిస్తారని గ్రామానికి చెందిన పూజారి తెలిపారు. తమ గ్రామంలో మల్లన్న స్వామి దేవాలయం156 ఏళ్లకు పూర్వం నుంచి ఉందన్నారు. కాగా షిడి ప్రదర్శనలో పాల్గొన్న ఒగ్గు అశోక్ అనేవ్యక్తిని, ఒక మేకను గ్రామస్తులంతా వారి ఇంటి నుంచి భాజా భజంత్రీలతో దేవాలయం వరకు ఊరేగింపుగా తీసుకు వస్తారు. అనంతసాగర్, సంజీవన రావుపేట, నగ్దర్, సిర్గాపూర్ గ్రామాల్లోని మల్లన్న జాతరలో పాల్గొని మల్లన్న ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. జాతర నిర్వాకులు, చక్కని ఏర్పాట్లు చేశారు. బండి షిడీ జాతరలో నియోజకవర్గంలో పాటు కర్ణాటక మహారాష్ట్రల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ మల్లన్న జాతర ప్రారంభం నుంచి జాతరులు కొనసాగుతాయి. నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోల సుధాకర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పోర్ట్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంజీవనరావుపేట మల్లన్న జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పిసిసి సభ్యులు కే .శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నగ్దర్ మల్లన్న జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మలిశెట్టి పాల్గొన్నారు.



# ఘనంగా పిఎంఆర్ జన్మదిన వేడుకలు



- అయ్యప్ప స్వాములకు అల్పాహారం ఏర్పాటు

**సదాశివపేట డిసెంబర్ 15 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, పిఎంఆర్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పులిమామిడి రాజు జన్మదిన వేడుకలు ఆదివారం పిఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పులిమామిడి రాజు జన్మదినం రాగం అనిల్ స్వామి స్థానిక అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా పులి మామిడి రాజు పైన ఉండాలని,ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రవి, నరేందర్, చింటూ, సాయి, సతీష్, రాము, అంజి, రాఘవేందర్, చిన్ను, హరి, మహిపాల్ పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న.."ఆత్మీయ సమ్మేళనం"..!



- మిర్జాపూర్ (బి)లో.."పూర్వ విద్యార్థుల సమ్మేళనం"..!

**న్యాల్ కల్, డిసెంబర్ 15, (జనంసాక్షి) :** న్యాల్ కల్ మండలం, మిర్జాపూర్ (బి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఎంతగానో అలరించింది. 2000/2001 విద్యా సంవత్సరానికి (పదవ తరగతి) గాను చెందిన పూర్వ విద్యార్థులు ఒక చోటుకు చేరుకొని ఒకరిని ఒకరు ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పూర్వ విద్యార్థులు ఆట, పాటలతో సందడి చేశారు. ఉన్నత స్థితిలో ఉన్న పలువురు ప్రముఖులు సభలో మార్గదర్శనం చేశారు. పట్టుదల, క్రమశిక్షణ, సమయస్ఫూర్తి, మానవత్వం, సేవానిరతి, దేశభక్తి, పేదలకు సాయం, ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి తోచిన విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని పలువురు ప్రముఖులు ఆత్మీయ సమ్మేళనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రాములు, ఉపాధ్యాయులు విద్యాసాగర్, సైదులు, వెంకటేశం, విశ్వనాథ్, లక్ష్మీ, విద్యార్థునులు ఉప్పరి మల్లేష్, మహిపాల్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రియాజ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభు శెట్టి, లక్ష్మి, రాణి, వనిత, లతీఫ్, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్





**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి):** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీ లో కుంబ్బం సాయి కిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజలో, మున్సిపల్ కౌన్సిలర్ పటేల్ ప్రవీణ్ నివాసంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప సద్దిపూజలో, కొలువుల తిరుపతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ ధర్మశాస్త్ర సామూహిక అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాల్లో మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ పటేల్ ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు



- స్వామి వారికి డోలరోహణం

**ఝరాసంగం, డిసెంబర్ 15, (జనంసాక్షి):** మండల పరిధిలోని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో ఆదివారం దత్త జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆశ్రమాన్ని వివిధ రంగుల విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించారు. కర్ణాటక , మహారాష్ట్ర లతో పాటు జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆశ్రమ ఆవరణలో దత్త యజ్ఞం, చండీయాగాలను వేద పండితులచే, వేదమంత్రోచ్ఛారణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం ఆశ్రమ ఆవరణలో దత్తాత్రేయని డోలావరణ కార్యక్రమాన్ని మహిళలు చేపట్టారు. ఆశ్రమానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్యశిఖమని అవధూత గిరి మారాజు, బావి పీఠాధిపతి డాక్టర్ సిద్దయ్య స్వామి లు అన్ని చర్యలను చేపట్టారు. జహీరాబాద్ ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా స్థానిక ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శ్రీ శ్రీ శ్రీ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 13 వ జాతర మహొత్సవ




**మొగుడంపల్లి, డిసెంబర్ 15, (జనంసాక్షి):** మొగుడంపల్లి మండల పరిధిలోని మీర్జాంపల్లి తండా లో ఆదివారం రోజు శ్రీ శ్రీ మరియమ్మ మాతా మరియు శ్రీ శ్రీ శ్రీ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 13 వ జాతర మహొత్సవం. తండా పెద్దలు మరియు యువకులు,జాతరని అంగరంగ వైభావంగా అట్ట పాటలతో జరుపుకున్నారు. గ్రామ పెద్దలు. నేనావత్ హరిసింగ్ నాయక్,ఖేతావత్ రాంసింగ్, ఆంగోత్ రూప్సింగ్ ఖార్భరీ, బానోత్ రూప్సింగ్ ఖార్భరీ, బానోత్ గోపాల్ (మాజీ సర్పంచ్), జాదవ్ నారాయణ (మాజీ సర్పంచ్), అంగోత్ చందర్,నేనావత్ భిక్కు, ప్రకాష్ నాయక్,నేనావత్ భారత్, బానోత్ నర్సింగ్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదరావాధి రొండా మల్లారెడ్డి

- దేవాలయాల ఉద్ధారణ
- గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని పోరాటం
- సేవా కార్యక్రమాలే తన ఊపిరి
- అవార్డు, గుర్తింపులే అతడి సొంతం

**శివ్వంపేట డిసెంబర్ 15 జనంసాక్షి :** నీకు ఎంత వుంది, నాకు ఇన్ని ఆస్తులు వున్నాయనీ సమాజం లో ఏక్కడైనా నలుగురు కలిస్తే ప్రధానంగా ఇదే చర్చ జరుగుతుంది. కానీ ఎవ్వరికీ ఆపద ఉంది, ఆపద లో ఉన్న వారినీ ఆదుకొనే సామాజిక స్పృహ ఎవ్వరికీ ఉంటుంది. ఆ దాయగుణం, కరుణామయ మూర్తి డాక్టర్ రొండా మల్లారెడ్డిలో నిండు గా ఉన్నది. మేడ్చల్ జిల్లా పూడూర్ గ్రామానికి చెందిన రొండా బుచ్చిరెడ్డి లక్ష్మీ దంపతులకు 1-6-1973 నాడు రొండా మల్లారెడ్డి జన్మించారు. చిన్నతనంలోనే నాయకత్వ లక్షణాలు పుష్కాలంగా ఉన్న మల్లారెడ్డి తనదైన శైలిలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు శ్రీకారం చుట్టి, మరో పక్క కాంగ్రెస్ పార్టీలో చేరి యువజన కాంగ్రెస్ నాయకుడిగా, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా రాష్ట్ర నాయకుడిగా పార్టీ పదవులల్లో కొనసాగుతూ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికీ ప్రధాన అనుచరుడిగా వుంటూ సామాజిక కార్యక్రమాలు నిర్వహించే వారు అయితే మల్లారెడ్డిలో మరోకోణం ఉంది. అదే భక్తిభావం చిన్ననాటి నుంచి తనలో ఉన్న దైవ చింతనతో ఆయన 21 సంవత్సరాల నుంచే అయ్యప్ప మాల దీక్ష తీసుకుంటూ ఆ కలియుగ దైవం హరిహారుల తనయుడు అయ్యప్ప కు ప్రియభక్తుడిలా మారిపోయాడు. తనతో పాటు చాలమంది అయ్యప్ప భక్తులకు ఈ ప్రాంతంలో సన్నిధానం లేక అయ్యప్పకు దేవాలయం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన రొండా మల్లారెడ్డి 2018 సంవత్సరం ఫిబ్రవరి నెలలో పూడూర్ గ్రామ శివారులో అయ్యప్ప దేవాలయాన్ని రాతి కట్టడంతో కోట్లాది రూపాయల తన స్వంత డబ్బులను వెచ్చించి నిర్మించినారు. ఈ ఆలయాన్ని 2019 నవంబర్ 22 న ప్రారంభించడానికి ప్రముఖ ఫిఠాధిపతులైన మాధవనందా సరస్వతీ, మధుసూదన సరస్వతీ, అయ్యప్ప పేరేన్నిక కలిగిన అరుణ్ గురుస్వాములతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యే లను ఆలయ ప్రారంభానికి ఆహ్వానించి, వారిచేతనే కలియుగ దైవం హరిహారుల పుత్రుడు అయినా అయ్యప్ప స్వామి దేవాలయాన్ని ప్రారంభిపజేశారు. హిందూ సనాతన ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పడంలో భాగంగా ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి 18 పడులతో అయ్యప్ప స్వామి మహా పడి పూజ కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ( ఏబిఏపి ) సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం 48 రోజులపాటు వివిధ రాష్ట్రాల నుంచి అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమలకు వెళ్లే స్వాముల కోసం కేరళ రాష్ట్రంలోని ఎరిమేలి, పళని, శంగొట్టాయి, నారాయణ తోడే ప్రాంతాలలో ప్రతిరోజు మధ్యాహ్నం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అన్నదానం చేస్తున్నారు. ఉదయం సమయంలో భక్తుల కోసం టీ, టిఫిన్లు అందజేస్తున్నారు, ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం డిసెంబర్ 20 నుంచి జనవరి 15 వరకు నిరాటకంగా కొనసాగిస్తున్నారు. ఈ సంస్థ అభివృద్ధి కోసం రొండా మల్లారెడ్డి నిర్విరామంగా కృషి చేస్తున్నారు. అన్నదానం కోసం తన తోచిన విధంగా సంపూర్ణ సహకారం అందజేస్తూ సమాజంలో ప్రజల మన్ననలు పొందుతున్నారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఆవు ఏఒక్కరిదో కాదని, గోవు లో 33 కోట్ల దేవతలకు నిలయమై ఉంటారని, ఏలిగెత్తి చాటుతూ రెండు తెలుగు రాష్ట్రాలల్లోనే కాకుండా యావత్తు దేశానికి ఈ సందేశం వెళ్ళడానికి, (గోవు)ను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, గో హత్యలను తక్షణమే నిలుపుదల చేయాలనీ డిమాండ్ చేస్తూ బాలకృష్ణ గురుస్వామి బృందం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేస్తున్న మహా పాదయాత్ర కు మల్లారెడ్డి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నారు. లక్షా రూపాయలతో శివ్వంపేట మండలం దొంతి వేణుగోపాల స్వామి దేవాలయ గోశాలకు పశు గ్రాసం అందజేశారు. ఇదే మండల పరిధిలోని తిమ్మాపూర్ శివారులోని బంగారమ్మ ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందించారు. శామీర్ పేట మండలం ఎల్లమ్మ దేవాలయానికి ద్వారం నిర్మాణం కోసం తన సొంత డబ్బులు 51 వేల రూపాయలు, అలాగే దేవరయంజాల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న దేవాలయానికి 51 వేల రూపాయలు, వర్గల్ మండలం చాందిఖాన్ మక్తలోని పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి 1 లక్షా 25 వేల రూపాయలను రొండా మల్లారెడ్డి ఈ సంవత్సరం లో ఇప్పటివరకు విరాళంగా అందజేశారు. అదేవిధంగా పూడూరు గ్రామంలో ఉన్న హరిహర నందన అయ్యప్ప స్వామి దేవాలయం ముందు ఉన్న రాతి మెట్ల కు రాగి, ఇత్తడి, బంగారం తాపడం పనులు పూర్తి చేయించారు. శబరిమలకు వెళ్లలేని అయ్యప్ప స్వామి మాలాధారణ భక్తులకు వారి యొక్క ఇరుముడులను ఇక్కడ సమర్పించుకునే విధంగా పలు రకాల సౌకర్యాలను కల్పించారు. అలాగే హరిహర నందన అయ్యప్ప స్వామి దేవాలయంలో 2024-25 సంవత్సరంలో సుమారు 55 మంది అయ్యప్ప స్వాములు వారి సన్నిధానాన్ని కొనసాగిస్తున్నారు. హిందూ ధర్మ పరిరక్షణ సమితి కార్యకర్తగా, ఆధ్యాత్మిక, సామాజికవేత్త పూడూరు హరిహర నందన అయ్యప్ప స్వామి దేవాలయం ధర్మకర్త రొండా మల్లారెడ్డి నిరంతరం సమాజ హితం కోసం పనిచేస్తున్నారు. అతడి యొక్క సామాజిక సేవలను గుర్తించిన తమిళనాడు రాష్ట్రాన్ని చెందిన ఆసియా వేదిక్ కల్చర్ రీసెర్చ్ కేంద్రం సంస్థ వారు మల్లారెడ్డిని గౌరవ డాక్టరేట్ పురస్కారానికి ఎంపిక చేశారు. ఆ సంస్థ యొక్క ఫౌండర్, తమిళనాడు హైకోర్టు అడ్వకేట్ జనరల్ మాలతి చేతుల మీదుగా 2022 వ సంవత్సరం సెప్టెంబర్ నెలలో గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. అదేవిధంగా 2022 సంవత్సరం డిసెంబర్ నెలలో తెలంగాణ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల ఫోరం రాష్ట్ర





ఉపాధ్యక్షుడిగా గత సంవత్సరం జూన్ మాసంలో రొండా మల్లారెడ్డి బాధ్యతలు చేపట్టారు. తన జీవితంలో పూడూర్ గ్రామ శివారులోని అయ్యప్ప సన్నిధానం వద్ద వేద పాఠశాల నిర్మించి అక్కడ విద్యార్థులకు వేద విద్యాను అందించడం, ఆ దేవుడు ఎంతశక్తి ఇస్తే ఆశక్తి మేరకు వైద్యశాల (దావా ఖాన) నిర్మించి పేదవారికీ ఉచిత వైద్యం అందించడం, అంతేకాదు ఈ ప్రాంతంలోనే ఆధునాతన గోశాలను నిర్మించి గో సంరక్షణ కు పాటు పడటమే తన జీవిత ఆశయాలని రొండా మల్లారెడ్డి నొక్కి వక్కనిచ్చారు. మల్లారెడ్డి సేవాలను గుర్తించిన ఏబీఏపీ జాతీయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నగరంలో కార్యక్రమం ఏర్పాటు చేసి పీఠాపై మల్లారెడ్డిని కూర్చోబెట్టి 2021-2022 సంవత్సరానికీ సంబంధించిన అయ్యప్ప గురు పురస్కారం అనే అరుదైన అవార్డుతో ఏబీఏపీ పౌండర్ దాస్, జాతీయ కార్యదర్శి ఉప్పల్ రాజు, తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ రాచర్ల రమేశ్, జాతీయ అధ్యక్షులు తిరుమల రావు, జాతీయ, ప్రాంతీయ సభ్యుల సమక్షంలో రొండా మల్లారెడ్డి ని శాలువాలు, పూలమాలలు, బొకేలతో అవార్డుతో ఘనంగా సన్మానించారు.

# మఖ్తల్ జాతరకు జనసంద్రం

- రథోత్సవానికి లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు...
- కనివినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు...
- తనదైన ముద్ర వేసిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి
- జిల్లాలో అతి పెద్ద జాతరగా మఖ్తల్ బ్రహ్మోత్సవాలు.







**మఖ్తల్ డిసెంబర్ 15 (జనంసాక్షి):** మఖ్తల్ పడమటి ఆంజనేయ స్వామి జాతరకు భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. లక్షలాది సంఖ్యలో భక్తులు రథోత్సవానికి తరలిరావడంతో ఆలయ పరిసరాలు జనసంద్రంగా మారాయి. ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కనివినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేయడంతో అందరూ ఈసారి ఏర్పాట్లు చాలా బాగున్నాయని మెచ్చుకొన్నారు. సాయంత్రం 6 గంటలకు రథోత్సవానికి ఎమ్మెల్యే, ఇతర ముఖ్య నేతలు హజరయ్యారు. భక్తులు నినాదాల మధ్య రథాన్ని లాగారు.

**తలనీలాలు సమర్పించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

ప్రతీ ఏడాది మాదిరిగానే ఈసారి కూడా జాతర రోజున ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తమ ఇంటి దైవం పడమటి ఆంజనేయ స్వామికి తలనీలాలు సమర్పించారు. తెల్లవారుజామున 3 గంటలకు ఆలయానికి చేరుకుని తలనీలాలు సమర్పించారు. అనంతరం వేకువజామున నాలుగున్నర కు కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని ఎలాంటి వీఐపీ ప్రోటోకాల్ లేకుండా క్యూ లైన్లలో వెళ్లి దర్శనం చేసుకున్నారు.

**పట్టు వస్త్రాలు సమర్పించిన చైర్ పర్సన్...**

జాతర సందర్భంగా ప్రతి ఏడాది మాదిరిగా స్వామి వారికి మున్సిపల్ చైర్ పర్సన్ పావని మల్లికార్జున్ పట్టు వస్త్రాలు సమర్పించారు. మున్సిపల్ ఆఫీస్ నుంచి ఆలయం వరకు మేళతాళాల మధ్య వచ్చి స్వామి వారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, బీజేపీ నేత బి.కొండయ్య, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. రాంలీలా మైదానంలో జాతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కట్టా సురేష్ గుప్తా గ్రైండర్లను ఉచితంగా ఏర్పాటు చేశారు. ఆలయంలో వీహెచ్ పీ ,భజ్ రంగ్ దళ్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా సేవలు చేపట్టారు. ఇక మధ్యాహ్నం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాల్లో అత్యవసర వైద్య సిబ్బంది ని ఏర్పాటు చేశారు. పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రథోత్సవం నిర్వహించారు. సహకరించిన అన్ని విభాగాల ఆధికారులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఈవో శ్యాంసుందరాచారి, ఆలయ ప్రధాన ధర్మకర్త ప్రాణేశాచారి ధన్యవాదాలు తెలిపారు.

# గ్రూప్-2 పరీక్ష కేంద్రాల తనిఖీ

- గ్రూప్ -2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలను ఎలాంటి పొర పాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం దేవర కద్ర మండలం చౌదరపల్లె లోని శ్రీ విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మహబూబ్ నగర్ పట్టణంలో మహబూబ్ నగర్ హై స్కూల్, సంస్కార్ విద్యాలయ, బ్రైట్ గ్రామర్ స్కూల్, మధ్యాహ్నం సెషన్ లో మహబూబ్ నగర్ పట్టణంలో తక్షశిల హై స్కూల్, రైన్ బో స్కూల్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతించకూడదని అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓఎంఆర్)పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని పరీక్ష ముగిసేంతవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆదివారం ఉదయం జరిగిన గ్రూప్-2 పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు జిల్లాలోని 54 పరీక్ష కేంద్రాల్లో 20584 అభ్యర్థులకు గాను (10380)మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని, 10204 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారని, మధ్యాహ్నం జరిగిన పేపర్2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్షకు అభ్యర్థుల 20584 మంది అభ్యర్థులకు గాను10314 మంది అభ్యర్థులు హాజరయ్యారని, 10270 మంది గైర్హాజరు అయ్యారని జిల్లా కలెక్టర్ తెలిపారు.